## దేవుని గూర్చి ఆలోచించడం

"మన అనుదిన ఆహారము కొరకైన పదార్థాలను దేవుడు మనకు ప్రసాదిస్తాడు, కాని వండుకోవలసిన పనిని మనమే చేసికోవాలని ఆయన ఎదురు చూస్తాడు."

"దానిని నెరవేర్చగలుగు సమయాన్ని బలాన్ని ప్రసాదించకుండ దేవుడు ఎన్నడు మనమీద ఒక బాధ్యతను మోపడు."

"కష్టకాలంలో దేవుడు చెంతనున్న సహాయం మాత్రమేగాక, కష్టంలోనుండి తప్పించ డానికి కూడా గొప్ప సహాయమైయున్నాడు."

"గెలుపు పొందే వారిగా ఉండాలని దేవుడు మనలను పిలువడు. నమ్మకస్థులమై యుండాలని ఆయన మనలను పిలుస్తాడు."

# భాగం 3:
# మనతో దేవుని బాంధవ్యం

మొదటి భాగం “దేవుని అపరిమితత్వం” దేవుని యొక్క విస్తారత ప్రత్యేకించి చూప బడింది. మనము ఆయన సర్వవ్యాపకత్వం, (సర్వజ్ఞత) సంపూర్ణ జ్ఞానం, మరియు సర్వశక్తిని గూర్చి ఆలోచించాం. ఈ సృష్టి సంబంధమైన దేవుని పరిమాణాలనే మనం ఆలోచన చేసినట్లయితే, మహా విశ్వంలో అత్యల్ప అణువులవంటి మనతో ఎందుకు ఆయన సంబంధం కావాలని కోరుతున్నాడో గ్రహించడం కష్టమౌతుంది.

రెండవ భాగంలో, “మనకొరకు దేవుని పూర్వోత్తర సంబంధమందు,” ఆయనను, సృష్టికర్తగాను, సృజింపబడిన ఆయన లోకంలో మనం సృజింపబడిన వారముగా ఉంచబడ్డాం అని చూచాం. చరిత్రలో దేవుడు ఉద్రేకం కలిగించెడు పాత్రను వహిస్తు న్నట్టును, చరిత్ర సంబంధమైన డ్రామాతో మనము భాగమైయున్నట్టు గ్రహించాం. తరువాత, దేవుని అత్యున్నతమైన గుణ లక్షణం పరిశుద్ధతయని గుర్తించాం. అందునుబట్టి, తన సృష్టికి సన్మార్గ స్వభావం ఉంది. ఆయన చరిత్ర, కరుణాహస్తపు దిక్సూచి (డైరెక్షన్) ద్వారా, ఖచ్చితమైన కట్టకడపటి అంతం, *telos*, సన్మార్గపు ప్రాధాన్యత కలిగియుంది. *telos*, దిశగా సన్మార్గపు నడక నడవాలని ఆయన మనలను కోరుతున్నాడు. మనకు ఆయన సహాయము, ప్రోత్సాహము, ప్రేమ ఈ ప్రయాణం విజయవంతం కావడానికి అవసరం. గనుక, మనతో దేవునికున్న బాంధవ్యము, ఆయన మనకు ప్రసాదించే దైవికమైన సహాయాన్ని మనం పరిశీలించుదాం.

> దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16, 17).

> ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:20, 21).

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు. ఆయన యందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు; విశ్వసింపనివాడు దేవుని అద్వితీయ

కుమారుని నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకుమునుపే తీర్పు తీర్చబడెను. ఆ తీర్పు ఇదే; వెలుగు లోకములోనికి వచ్చెను గాని తమ క్రియలు చెడ్డవైనందున మనుష్యులు వెలుగును ప్రేమింపక చీకటినే ప్రేమించిరి. దుష్కార్యము చేయు ప్రతివాడు వెలుగును ద్వేషించును, తన క్రియలు దుష్క్రియలుగా కనబడకుండునట్లు వెలుగు నొద్దకు రాడు. సత్యవర్తనుడైతే తన క్రియలు దేవుని మూలముగా చేయబడియున్నవని ప్రత్యక్షపరచబడునట్లు వెలుగునొద్దకు వచ్చును (యోహాను 3:16–21).